తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) 1988 ఉగాది మినీ కథల పోటీలో
రు. 300 లు బహుమతి పొందిన కథ



# కంకుల దొంగ

శివరాత్రి వేడుకలు ముగిశాయి. ఇప్పుడు ఆ గ్రామంలోని రైతులందరి దృష్టి తమ పొలాలలో ఇబ్బడిముబ్బడిగా పండి, కోతకు సిద్ధంగా వున్న జొన్న పంట వైపు కేంద్రీకరింపబడుతోంది. కొందరు కూలీలను సమీకరిస్తుంటే, మరి కొందరు కొడవళ్ళను సిద్ధం చేసుకుంటున్నారు.

రామయ్య కూడా అటకపై వున్న కొడవళ్ళను దించి వాటిని సానబెట్టించడానికి కొలిమి దగ్గరకు వెళ్ళబోతున్నాడు.

"రామన్నా!" బయటి నుంచి బిగ్గరగా కేక వినపడడంతో ఎదురుగా ఆజానుబాహుడు వీరయ్య నుంచొని వున్నాడు యమదూతలాగా! కండలు తిరిగిన కారు నలుపు శరీరం, ఎర్రని కండ్లు, గుబురు మీసాలు, మెడలో వెండి కడియం, చేతిలో దుడ్డుకర్ర - చూస్తే పిల్లలు దడుచుకునే ఆకారం! అతడు ఆ గ్రామ పరిసరాలలోని పంట పొలాలకు కాపలాదారుడు!

"నువ్వా వీరన్నా! ఏమిటిలా వచ్చావు?" ఆశ్చర్యంతో ప్రశ్నించాడు రామయ్య.

"నిన్ను రాములోరి గుడికాడికి పిల్చుకరమ్మన్నారు పెదకాపు సిద్దారెడ్డి! అంతా ఆడనే వుండారు! పద!" అన్నాడు వీరయ్య.

"ఎందుకట?" ఆశ్చర్యపోతూ అడిగేడు రామయ్య.

"ఎందుకా? నీ కింకా తెలీదూ? ఊరు ఊరంతా గుడికాడ చేరుంటేను! అసలు దొంగతనం జరిగింది మీ చేలోనే రామన్నా!"

"దొంగతనమా! మా చేలోనా! నా కేమీ తెలీదు వీరన్నా! అసలేమిటో జరిగింది వివరంగా చెప్పు"

"అయ్యోరామ! ... నేను తెల్లవార్ఝామునే మామూలుగా పొలాల మీదికి కాపలాకు వెళ్ళావా! అలా వెళ్ళి, మీ ఉత్తరపు చేని గట్టు మీదికి చేరుకున్నా. అటు మాత్తునుగదా - దొంగ నరిసిగాడు నెత్తిన ఒక పెద్ద గోతాంతో ఉరుకులు పరుగుల మీద వస్తున్నాడు. నాకు అనుమానం వేసింది. వెంటనే వాడి వెనకాలే వెళ్ళి నడ్డిపున ఒక్క తన్ను తన్నినా. అంతే, వాడు ముందుకు తూలి పడిపోయేడు. ఆ గోతాం అల్లంత దూరాన పడిపోయింది. చూద్దును గదా! ఆ గోతాం నిండుగా ఇంతింతలావు కంకులు! ... వాడిని లేపి "ఎక్కడివిరా ఈ కంకులు?" అని గదమాయించేను. "రామన్నగారి చేలోవి!" అని గొణుక్కున్నాడు. పైగా వాడు బాగా తాగినట్టున్నాడు. నోట్లోంచి మాట కూడా సరిగా రావడంలేదు! నీ పని పెద్ద మనుసులు చూసుకుంటారు లెమ్మని చెప్పి, వాడిని లాక్కొచ్చి రాములోరి గుడి ముందరి వేపసెట్టుకు ఇరగ్గట్టేశాను. వెళ్ళి పెదకాపుకు విసయం జెప్పాను. ఆయన్నిన్ను ఉన్నపళంగా పిల్చుకరమ్మన్నారు. అదీ సంగతి! ఇక పోదాం పద!" అని తొందర పెట్టసాగేడు వీరయ్య.

అంతవరకు ముక్కు మీద వేలేసుకుని ఆలకిస్తున్న రామయ్య — "నీవు పోతూ వుండు, వెంబడే వస్తాను" అని పైపంచ కోసం లోనికి వెళ్ళాడు. ఇది విన్న ఆయన భార్య మంగమ్మ గయ్యిన లేచింది.

"దొంగ సచ్చినోడు. వాడి కన్ను మన చేని మీదే పడింది కాబోలు. ఆ ఉత్తరపు చేను ఈ యేడు జొన్న పంట విరగబండింది! కడముంతంత కంకులు! ఎన్ని గిల్లేడో ఏమో! ... ఏమయ్యో! నీవు మెత్తమెత్తగా మాట్లాడకుండా గట్టిగా మాట్లాడు! వాడికి గట్టిగా బుద్ధి వచ్చేట్లు చేయాల! లేకపోతే వాడు మళ్ళీ మన పొలాలలో పడి పండిన పంటను ఊడ్చుకపోతాడు! దొంగెదవ!" అని భర్తను హెచ్చరించింది వాడిని తిట్టుకుంటూ.

"సరేలే - నాకు తెలుసుగాని నీ పని చూసుకో-పో!" అంటూ రామయ్య గుడివైపుకు బయలుదేరాడు.

రామాలయం దగ్గర జనమంతా గుంపులు గుంపులుగా వున్నారు. రామయ్య వాళ్ళను తోసుకుని ముందుకు వెళ్ళేడు. నరిసిగాడు వేపచెట్టుకు కట్టబడి వున్నాడు. ప్రక్కనే కంకుల గోతాం వుంది. వాడు లజ్జతో తల వంచుకుని వున్నాడు. కళ్ళ నుంచి నీళ్ళు కారిపోతూ వున్నాయి. అప్పటికే తలా ఒకటి వడ్డించినట్లున్నారు. వాడి వళ్ళంతా వాతలు తేలి వుంది! రామయ్య వాడివైపు తేరిపార చూశాడు. వీపుకు అతుక్కొనిపోయి వున్న పొట్ట, లోపలికి పీక్కొనిపోయి వున్న దవడలు! అవమానంతో కృంగిపోతున్న వాడిని చూసేసరికి రామయ్యకు కోపం స్థానే జాలి చోటుచేసుకుంది.

రామయ్య నెమ్మదిగా వాడి దగ్గరకు నడిచాడు. వాడు గడగడ వణకడం మొదలుపెట్టాడు. రామయ్య వాడిని చావగొడ్తాడని జనమంతా కడు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు! వారికి నిరాశే ఎదురైంది!

రామయ్య వాడి తల నిమిరి —

"నరసయ్యా!" అని పిల్చాడు మృదువుగా. నరసయ్యకు నోటి నుంచి మాటలు రావడం లేదు.వాడు మూగగా రోదిస్తున్నాడు! రామయ్య తలెత్తి అటు వైపు చూశాడు. ఎదురుగా గుడి ముందు నులక మంచం మీద పెదకాపు ఆసీనుడై వున్నాడు-మీసం సవరించుకుంటూ.

"ఏం రామయ్యా, వాడినేం ముద్దుగా పలకరిస్తున్నావు-రెండు తగలనీక? అందరి వంతైపోయింది! సొమ్ము పోగొట్టుకున్నోడివి నీవే ఇక మిగిలుండేది - కానీ! ఇక వాడీ జన్మలో దొంగ పనులు చేయకుండా బుద్ధి రావాల! దొంగ లడ్డాక!" అన్నాడు పళ్ళు నూరుతూ.

రామయ్య నెమ్మదిగా ఆయన వద్దకు నడిచేడు.

వేసిపల్లె వెంకట సుబ్బారెడ్డి

"అయ్యా, రెడ్డిగారూ! వరపయ్య మా చేలో కంకులు దొంగతనంగా కోశాడని మీరు పొరబడ్డారు!"

పెదకాపు ఎగిరిపడి —"ఆ ఏంది, మళ్ళాజెప్పు!" రామయ్య మాటలను నమ్మలేకపోతున్నాడు పెదకాపు. రామయ్య గొంతు సవరించుకున్నాడు.

"వాడిని అసలు మా చేలోకి వెళ్ళమంది నేనే! చీకటితో వెళ్ళి ఉత్తరపు చేలో బాగా పెద్దవిగా వుండే కంకులు చూచి ఒక బస్తాడు గిల్లకరారా అని చెప్పాను విత్తనాలకు రాలగొట్టుకోడానికని. నేనే వాడి చేతికి గోతామిచ్చి పంపేను! ఆ ముదనష్టపోడు బాగా తాగి వున్నందువల్ల వీరయ్యకు బదులు జెప్పలేకపోయాడు! అందువల్ల వాడు నిజంగా దొంగిలించాడనే అనుమానంతో వీరయ్య వాడిని ఇక్కడికి లాక్కొచ్చి కట్టివేశాడు! ఇదీ అసలు జరిగింది!"

ఇది విని పెదకాపుతోటి అక్కడున్న వారంతా నిర్ఘాంతపోయేరు! దొంగ నరిసిగాడు నిజంగా దొంగతనం చేయలేదా? నమ్మలేకపోతున్నారు రామయ్య జవాబును విని.

గోతాన్ని నరసయ్య తలపైకెత్తాడు. ఆయన ముందు నడుస్తుంటే వాడు ఆయన వెనకాలే కుంటుకుంటూ నడవసాగేడు.

రామయ్య ఇంటి దగ్గరకు చేరుకున్నాక - ముందు పంచలో కంకుల గోతాన్ని పడవెయ్యమని చెప్పి లోపలికి వెళ్ళేడు. మానెడు జొన్నలను చేటలో పోసుకుని తీసుకొచ్చి — "తుండుగుడ్డ పట్టు!" అని వాడి కండువాలో పోశాడు.

వాడు చటుక్కున ఆయన పాదాల మీద పడి రోదించసాగేడు. "కంకులు గిల్లినందుకు కూలిరా!" అన్నాడు రామయ్య దరహాసంతో.

"అయ్యా! నా జన్మలో ఇక నేను దొంగతనం చేయను! బుద్ధి వచ్చింది, మీలాంటి ధర్మాత్ముల చేలో దొంగతనంగా కంకులు కోసిన పాపిని! నన్ను క్షమించండి!" అని వాడు ఆయన కాళ్ళను చుట్టేశాడు.

"నాకు కావల్సింది అదేరా! నీవీ నీచ వృత్తి మానుకుని సంఘంలో పరువుగా బ్రతకడం నేర్చుకో.

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) వారి బహుమతి పొందిన కార్టూను




"నిజమేనంటావా నీవు జెప్పేది?" ప్రశ్నించేడు గంభీరంగా పెదకాపు. ఆయనకు కడుపు మండిపోతోంది. నరసయ్యపై వేయబడే అపరాధ రుసుము చేజారిపోతున్నందుకు విపరీతమైన బాధ కలుగుతున్నది. పాపం, అనుభవిస్తున్న ప్రాణం కదా!

"అబద్ధం ఆడాల్సిన అవసరం నాకేమొచ్చింది? నేను వాడిని కంకులు కోయడానికి చేలోకి పంపింది యదార్థం!" దృఢంగా వుంది రామయ్య సమాధానం. పెదకాపు చివాలున లేచి వ్యంగ్యంగా —

"అయ్యో! ఉత్తపుణ్యానికి వాడిని బాదేశాము గదరా! ఒరేయ్ వీరయ్యా! వాడి కట్లు విప్పదీసెయ్!" అని ధుపుక్కున వుమ్మేసి నోట్లో వున్న చుట్ట పీకెనూనేలకేసి కొట్టి చరచరా వెళ్ళిపోయాడు. జనమంతా ఆశాభంగంతో వెళ్ళిపోవడం మొదలెట్టారు.

వీరయ్య ఉసూరుమంటూ వాడికి కట్టి వున్న త్రాళ్ళను ఊడదీశాడు. రామయ్య ఆ జొన్న కంకుల

కష్టించి బ్రతకడంలోనే వుందిరా తృప్తి! అప్పుడే నీవు మనిషివవుతావు!"

"అలాగే బాబూ! అలాగే! మీ పాదాల సాక్షిగా చెబుతున్నాను. నా జీవితంలో ఎప్పుడూ దొంగతనం చేయను. కాని నన్నెవ్వరూ నమ్మరు బాబూ! నాకింత పని ఇప్పించండి. మీ మేలు ఎన్నటికీ మరచిపోను!" దీనంగా బ్రతిమలాడసాగేడు.

"అలాగే! రేపటి నుంచి మీ భార్యాభర్తలిరువురూ కోతలకు మా పొలంలోకి రండి! తర్వాత కూడా నీకు ఏదో ఒక పనిని చూపుతాను. అంతేగాదు, మంచి రోజు చూసి చెప్తాను - "మా గేదెలలో ఒక మంచి పాడిగేదెను నీకు తోలిపెడ్తాను- పాలికి మేపుకుంటూ నీవు, నీ పిల్లలూ సుఖంగా, గౌరవంగా బ్రతకండి!" రామయ్య మాటలకు నరసయ్య కనుల వెంట ఆనంద భాష్పాలు రాలినై.

"అంతా మీ చలవ బాబూ! నా పిల్లలు అదృష్టవంతులు! సెలవిప్పించండి బాబూ!" అని రామయ్య దగ్గర సెలవు తీసుకుని బయలుదేరాడు - నరసయ్య జొన్నగింజల మూటను భుజాన వేసుకుని.

పొరిగింటికెళ్ళిన ఆయన భార్య మంగమ్మ ఉరుకులు పరుగులతో వచ్చింది జరిగింది పిల్లల ద్వారా తెలుసుకుని.

"అయినా ఇదేం చోద్యమయ్యా! ఇలా ఎవరైనా చేస్తారా? వాడు చేసిన పనికి కూలి గింజలిచ్చి పంపేరా? ఎవరైనా వింటే నవ్విపోతారు!" అని రుసరుసలాడడం మొదలెట్టింది. అందుకు రామయ్య నవ్వుతూ —

"అవును మరి! వాడు గోతాం కంకులు గిల్లినందుకు కూలి ఇవ్వడం న్యాయమే కదా! చూడు - ఒక మనిషిని బాగుపరచడంలోనే వుంది గొప్పతనం! నేనే గనక - నిజంగా వాడే దొంగతనం చేశాడని వాడి నేరాన్ని అంగీకరించి వుంటే - పెదకాపు వాడికి వందో, రెండొందలో అపరాధ రుసుం వడ్డించేవాడు. ఆ రుసుమును వాడి ప్రాణాలను తీసి వసూలు చేసేవాడు. కాని, ఆ డబ్బు పేరుకు మాత్రం దేవుడికి అనేగాని, ఆయన సొంతానికే వాడుకుంటాడనేది బహిరంగ రహస్యం! ఇలా ఈ గ్రామంలో రకరకాల నేరాల క్రింద వసూలైన అపరాధ రుసుములు ఎన్ని వేలు దిగమింగి వున్నాడో ఆ దేవుడికే ఎరుక! అందుకనే వీడికి ఆ అపరాధ రుసుం తప్పించాను. లేకపోతే - ఆ డబ్బు కొరకు మళ్ళీ వీడు దొంగతనం చేయాలి గదా! అందుకనే వాడిని మనిషిగా మారుద్దామని, మంచి మార్గంలో నడిపిద్దామని ఇలా చేశాను. చేసిన నేరానికి శిక్ష అంటావా? నలుగురి చేతా తన్నులు, చీవాట్లు దండిగానే లభించాయి! ఇప్పటికైనా వాడు బుద్ధి తెచ్చుకుని మంచి మనిషిగా మనగలిగాడంటే నా ప్రయత్నం సఫలమయిందనే భావిస్తాను! అంతే! ... నేను చేనిదాకా వెళ్తొస్తా!" అంటూ రామయ్య నెమ్మదిగా నడక సాగించేడు చేలవైపు.

"బాగుంది సంబడం!" అంటూ మూతిని మూడు వంకర్లు తిప్పుతూ పశువుల కొట్టాం వైపు వెళ్ళింది మంగమ్మ.

* (పాలికివ్వడమంటే - గేదెను మేపుకుంటున్నవాళ్ళు పాడిని పూర్తిగా అనుభవించవచ్చు. ఈనిన దూడలలో సగ భాగం హక్కు వుంటుంది. కాని, అసలు గేదె ఎప్పటికీ సొంతదారునిదే. ఇలాగ కోడిపెట్టలను కూడా పాలికిస్తారు. ఈ పద్ధతి రాయలసీమ కుగ్రామాలలో ఇప్పటికీ వుంది.)